GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

T MEDIA

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 245 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం : ఏప్రిల్ 26-2024 | పేజీలు : 3

ప్రమాదానికి గురైన ఎయిర్‌ఫోర్స్ విమానం

టీ మీడియా, ఏప్రిల్ 25,రాజస్థాన్ :

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఓ విమానం ప్రమాదానికి గురైంది. గురువారం ఉదయం రాజస్థాన్‌లోని జైసల్మేర్ జిల్లాలో కుప్పకూలిపోయింది. ఈ విషయాన్ని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. సాధారణ శిక్షణా సమయంలో విమానం ప్రమాదానికి గురైనట్లు తెలిపింది. జైసల్మేర్ జిల్లా హెడ్ క్వార్టర్స్ నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధని జాజియా గ్రామంలో ఓ బహిరంగ ప్రదేశంలో విమానం కూలిపోయినట్లు తెలిపింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదని తెలిపింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం, వైమానిక దళ అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు మాత్రం తెలియరాలేదు. ఘటనపై కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీ ఏర్పాటు చేసినట్లు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ వెల్లడించింది.

చంద్రబాబు స్క్రిప్ట్ చదివేవారు

వైఎస్ వారసులా?

- పసుపు చీరకట్టుకుని వాళ్ల కుట్రలో భాగస్వాములయ్యారు
- అవినాష్ తప్పుచేయలేదని నమ్మా.. అందుకే టిక్కెట్టు ఇచ్చా
- పులివెందులలో సిఎం వైఎస్ జగన్ భావోద్వేగ ప్రసంగం

టీ మీడియా, ఏప్రిల్ 25,కడప

ఒక్కడిగా తనను ఎదుర్కోలేని చంద్రబాబు గుంపుగా వస్తున్నారనీ, ఆయన స్క్రిప్టు చదువుతున్న కొందరు ఇప్పుడు తామే అసలైన వైఎస్ వారసులమంటూ చెప్పుకోవటం సిగ్గుచేటని వైసిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విమర్శించారు. పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసిపి అధ్యక్షుడు, సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారంనాడు తన నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులతో ర్యాలీగా వెళ్లారు.అ నంతరం జరిగిన సభలో సిఎం జగన్ భావోద్వేగంగా తన ప్రసంగాన్ని కొనసాగించారు. ప్రసంగం మొత్తం ఆయన మాటల్లోనే%ొ%అవినాష్ ఏ తప్పు చేయలేదని నేను నమ్మాను కాబట్టే.. టికెట్ ఇచ్చాను. నా సొంత గడ్డ, నా పులివెందుల, నా ప్రాణం. ప్రతీ కష్టంలో పులివెందుల నా వెంట నడిచింది. పులివెందుల అంటే నమ్మకం, అభివృద్ధి, ఒక సక్సెస్ స్టోరీ. మంచి మనసు, బెదిరింపులకు లంగకపోవడం మన కల్చర్. పులివెందుల ఒక విజయగాథ. మంచి చేయడం, మాట తప్పకపోవడం మన కల్చర్. టీడీపీ మాఫియా నాలుగు దశాబ్దాల దుర్మార్గాల్ని ఎదురించింది పులివెందుల బిడ్డలే. కరువు ప్రాంతంగా ఉన్న పులివెందులకు కృష్ణా నది నీళ్లు వస్తున్నాయి. పులివెందుల కల్చర్, కడప కల్చర్, రాయలసీమ కల్చర్ అంటూ మనపై వేలెత్తి చూపిస్తున్నారు. ఈ అభివృద్ధికి కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డే ముఖ్యకారణం. వైఎస్సార్, జగన్‌లపై లేనిపోని ముద్రలు వేసి దెబ్బతీయడానికి చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మ ప్రయత్నిస్తున్నారు. ఈ మధ్య కాలంలో కొత్తగా వైఎస్సార్ వారసులమని. వారి కుట్రలో భాగంగా ప్రజల మధ్యకు నా సోదరీమణులు వస్తున్నారు. వైఎస్సార్ కుటుంబాన్ని టార్గెట్ చేసింది ఎవరు? నాన్నపై కక్షతో, కుట్రతో ఆయనపై కేసులు పెట్టింది ఎవరు? ఆ కుట్రలు చేసిన పార్టీలో చేరిన వాళ్లు.. వైఎస్సార్ వారసులా? ఆ మహానేతకు వారసులు ఎవరనేది చెప్పాల్సింది ప్రజలే. వైఎస్సార్ లెగసీని లేకుండా చేయాలని చూసింది ఎవరు? వైఎస్సార్ పేరును సీబీఐ ఛార్జ్‌షీట్‌లో చేర్చింది ఎవరు?.వైఎస్సార్ కుటుంబాన్ని టార్గెట్ చేసింది ఎవరు? మీ బిడ్డను ఎదుర్కోలేక.. ఒక్కరి మీదకు ఇంతమంది ఏకమైతున్నారు. కానీ సంక్షేమం, అభివృద్ధిలో వైఎస్సార్ బాటలో మరో రెండు అడుగులు ముందుకు వేసింది మన ప్రభుత్వం. పసుపు చీర కట్టుకుని వాళ్ల కుట్రలో భాగమైన వీళ్లా వైఎస్సార్ వారసులు?. వైఎస్సార్‌పై కుట్రలు చేసిన వాళ్లు ఇస్తున్న స్క్రిప్టులు చదువుతున్న వాళ్లు.. వైఎస్సార్ వారసులా?. వైఎస్ వివేకానందను చంపింది ఎవరో అందరికీ తెలుసు. వైఎస్ వివేకాను నేనే చంపాను అన్న వ్యక్తి బయట తిరుగుతున్నారు. అవినాష్ ఏ తప్పు చేయలేదని నేను నమ్మాను కాబట్టే.. టికెట్ ఇచ్చాను. వివేకాను చంపిన నిందితుడికి మద్దతిస్తుంది ఎవరు? వివేకాకు రెండో భార్య ఉన్నది వాస్తవం కాదా? అవినాష్ రెడ్డి లేవనెత్తిన ప్రశ్నలు సహేతుకమే కదా? అవినాష్ జీవితాన్ని నాశనం చేయాలని చూస్తున్నారు' అంటూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపి అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గన్నారు.

రిజర్వేషన్లు కావాలా?.. వద్దా? అనేదానికి ఈ ఎన్నికలే రెఫరెండం

టీ మీడియా, ఏప్రిల్ 25,వరంగల్:

ఆర్ఎస్ఎస్ భావజాలం, బీజేపీ విధానం రిజర్వేషన్లు రద్దు చేయడమే అని.. ఆర్ఎస్ఎస్ ఆలోచనను దేశంపై రుద్దాలనే కుట్ర చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ రిజర్వేషన్లు రద్దు కోసం మోదీ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వంద సంవత్సరాల్లో రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఆర్ఎస్ఎస్ కంకణం కట్టుకుందన్నారు. తమకి మెజారిటీ వస్తే రిజర్వేషన్లు తీసేయడం సులభమని మోదీ అనుకుంటున్నారని ప్రధాని దేశాన్ని మోసం చేశారని దుయ్యబట్టారు. డబుల్ ఇంజిన్ అంటే అదానీ, ప్రధాని అంటూ వ్యాఖ్యలు చేశారు. పదేండ్లలో కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు.

ఆ 14 మంది కంటే మోదీ చేసిన అప్పులే ఎక్కువ

పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని కేవలం 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారన్నారు. పదేండ్ల మోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమన్నారు. నల్లధనం తెస్తానన్న మోదీ పది పైసలు కూడా తేలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 55 రూపాయల పెట్రోల్.. మోదీ వచ్చాక రూ.110 చేశారన్నారు. జీఎస్టీ పేరుతో మోదీ దోపిడీ చేశారని మండపిడ్డారు. దేవుడి పేరు చెప్పే బీజేపీ అగరబత్తీలపై కూడా జీఎస్టీ వేశారన్నారు. చిన్న పిల్లల పెన్సిల్, రబ్బర్‌లపై కూడా జీఎస్టీ వేశారంటూ ఆగ్రహించారు. 14 మంది ప్రధాన మంత్రులు చేసిన అప్పుల కంటే.. మోదీ ఒక్కడే డబుల్ అప్పులు చేశారన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు అన్నింటినీ కార్పొరేట్ కంపెనీలకు అమ్మేశారన్నారు. దేశాన్ని తప్పకుండా ఎక్స్ రే తీస్తామన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. ఓబీసీ రిజర్వేషన్లు 27 శాతాన్ని 50 శాతానికి పెంచుతారనేదే బీజేపీ భయమన్నారు. మండల్ ఉద్యమానికి వ్యతిరేకంగా బీజేపీ కమండల్ ఉద్యమాన్ని తెచ్చిందన్నారు. బీజేపీకి వేసే ప్రతి ఓటు రిజర్వేషన్లు తీసేయడానికి ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చారు. కొందరు స్థానిక రాజకీయాల కోసం రిజర్వేషన్లు తీసేయడానికి సిద్ధమైన బీజేపీకి మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. రిజర్వేషన్లు కావాలా? వద్దా అనే దానికి ఈ ఎన్నికలు రెఫరెండమని తెలిపారు. రిజర్వేషన్లు ఉండాలి అనేవాళ్ళు కాంగ్రెస్‌కు ఓటేయాలని.. వద్దు అనేవాళ్ళు బీజేపీకి ఓటేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల

-పల్లా రాజీనామాతో ఉప ఎన్నిక

-మే 2 నుంచి నామినేషన్ , 27న పోలింగ్

టీ మీడియా, ఏప్రిల్ 25,హైదరాబాద్ :

వరంగల్ %-% ఖమ్మం %-% నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం నేడు విడుదల చేసింది. ఈ ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ మే 2వ తేదీన జారీ కానుంది. మే 2 నుంచి 9వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 10వ తేదీన నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ మే 13. ఈ ఉప ఎన్నికకు మే 27వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు.27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. వరంగల్ %-% ఖమ్మం %-% నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఈ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.

భారీ అగ్నిప్రమాదం..ఆరుగురు మృతి

టీ మీడియా, ఏప్రిల్ 25,పాట్నా:

భారీ అగ్నిప్రమాదం జరగడంతో ఆరుగురు మృతిచెందగా, మరో 19మంది గాయపడిన ఘటన బీహార్‌లో చోటుచేసుకుంది. క్షతగాత్రులను పోలీసులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్ పేలుడు కారణంగానే ఈ మంటలు చెలరేగినట్లు సమాచారం అందుతోంది. పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఓ అధికారి తెలిపారు. ప్రస్తుతం ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రమాదంలో చిక్కుకున్న పలువురిని రక్షించారు.బీహార్ రాజధాని పాట్నాలోని రైల్వే జంక్షన్ ఎదురుగా ఉన్న పాల్ హోటల్ భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గురువారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. భవనం మొత్తం మంటలు, పొగతో చుట్టుముట్టింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. హుటాహుటినా సంఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపుచేశారు. అగ్నిమాపక శాఖ డీఐజీ మృత్యుంజయ్ కుమార్ కూడా ఘటనా స్థలంలో ఉన్నారు. మంటలు దాదాపు అదుపులోకి వచ్చినట్లు ఆయన తెలిపారు. హోటల్‌లోని గదుల్లో ఎవరైనా చిక్కుకుపోయారా అని సోదాలు చేస్తున్నారు. హోటల్ నుంచి దాదాపు 25 మందిని రక్షించినట్లు ఆయన తెలిపారు. 11 గంటల ప్రాంతంలో పాల్ హోటల్‌లో అగ్నిప్రమాదం గురించి సమాచారం వచ్చిందని, అగ్నిమాపక సిబ్బంది ఎంతో ధైర్యంతో మంటలను అదుపు చేశారని తెలిపారు.

వైఎస్ జగన్ నామినేషన్

టీ మీడియా, ఏప్రిల్ 25,పులివెందుల :

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మే 18వ తేదీ జరగనున్న ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ మోహన్ రెడ్డి వైకాపా తరపున పులివెందుల అసెంబ్లీ స్థానానికి నామినేషన్ వేశారు. గురువారం విజయవాడ నుంచి పులివెందులకు చేరుకున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వైసిపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సి ఎస్ ఐ చర్చ్ మైదానంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని అనంతరం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వెంకటేష్ కు నామినేషన్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ చైర్మన్ చిన్నప్ప పాల్గొన్నారు.

దేశ సంపదను కొద్దిమందికే కట్టబెట్టేందుకు మోడీ ప్రయత్నం

-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

టీ మీడియా, ఏప్రిల్ 25,హైదరాబాద్:

కొద్దిమంది తన స్నేహితులు, క్రోనీ క్యాపిటలిస్టులకు మోడీ ప్రభుత్వం దేశ సంపదను కట్టబెట్టే ప్రయత్నం చేస్తోందని మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. మోడీ పాలనపై గాంధీ భవన్‌లో 'నయవంచన పదేండ్ల మోసం %-% పదేండ్ల విధ్వంసం' పేరుతో కాంగ్రెస్ ఛార్జిషీట్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా భట్టివిక్రమార్క మాట్లాడుతూ%ొ% జనాభాను కులాలు మతాలుగా విభజించి మతకల్లోలాలు సృష్టించేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీ కాలంలో ఒక రాష్ట్రంపై మరొక రాష్ట్రంపై దాడి చేసి సంపదను దోచుకునేవని%ొ% ఇప్పుడు మోడీ హయాంలోనూ అదే ధోరణి కనిపిస్తోందన్నారు. పదేళ్లుగా ఈ దేశ ప్రజలను మోడీ ప్రభుత్వం ఏవిధంగా మోసం చేస్తుందో చూశామన్నారు. లోక్ సభ ఎన్నికల్లో గెలుపొందేందుకు మోసపూరిత హామీలు ఇస్తోందని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోడీ గతంలో హామీ ఇచ్చారని%ొ% కానీ పదేళ్లలో ఈ హామీని నెరవేర్చలేదన్నారు. ప్రపంచవ్యాప్తంగా పేరుకుపోయిన భారతీయుల నల్లధనాన్ని వెలికి తీసి దేశంలోని పేదవాళ్ల అకౌంట్లో 15 లక్షల చొప్పున జమ చేస్తానని హామీ ఇచ్చారని%ొ% కానీ ఇప్పటి వరకు దేశంలో ఏ ఒక్క పేదవాని ఖాతాలో ఆ డబ్బు పడలేదన్నారు. పెద్ద నోట్ల రద్దుతో నకిలీ కరెన్సీని అరికడతామని చెప్పారని%ొ% పదేళ్లయిన ఈ హామీకి సంబంధించిన సమాచారం కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రధాని తన కొద్దిమంది క్రోనీ క్యాపిటల్స్ స్నేహితుల కోసం విదేశీ సంపదను ఎలా దోచిపెడుతున్నారో%ొ% రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర నిర్వహించి దేశ ప్రజలకు వివరించారన్నారు. దేశ సంపదను కొద్దిమందికి కట్టబెట్టాలని చూసే మోదీ ఓ వైపు.. కుల గణన చేసి అధిక శాతం ఉన్న జనాభాకు ఈ దేశ సంపదను పెంచాలని రాహుల్ గాంధీ మరోవైపు ఈ ఎన్నికల్లో పోరాటం చేస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని, లౌకికవాదం, ఈ దేశ సంపదను కాపాడేందుకు రాహుల్ గాంధీ నిత్యం ప్రజల్లో తిరుగుతున్నారన్నారు. లౌకికవాదం ప్రజాస్వామ్యం ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు మీడియా ముందుకు రావాలని భట్టివిక్రమార్క విజ్ఞప్తి చేశారు. చార్జిషీట్‌లో పేర్కొన్న ప్రతి విషయాన్ని ప్రతి పౌరునికి ఇంటికి చేరే విధంగా కాంగ్రెస్ సైన్యం కృషి చేయాలన్నారు.

చిన్నోడికి పెద్ద బాధ్యత

- తల్లి ఉద్యోగం ..కొడుకు విధులు..

టీ మీడియా, ఏప్రిల్ 25, వేములవాడ :

నిత్యం వేలాది మంది భక్తులతో రద్దీగా ఉండే రాజన్న క్షేత్రం. ఎప్పుడు ఏదో ఒక వార్తల్లో రాజన్న దేవాలయ ఉద్యోగులు ఉంటారు.. సుమారు 14 సంవత్సరాల వయసు ఉన్న చిన్నోడికి పెద్ద బాధ్యత దేవాలయ ఏ అధికారులు ఇచ్చారో తెలియదు కానీ, ఈ చిన్నోడు దేవాలయంలోనీ బుకింగ్ కౌంటర్లో గండాదిపం టికెట్లు భక్తులకు ఇస్తూ కెమెరాకు చిక్కాడు.. దేవాలయంలో విధి నిర్వహణలో అధికారుల పర్యవేక్షణ ఏ రేంజ్ లో ఉందో ఈ ఫోటో చూస్తే అర్థమవుతుంది.. రికార్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఉద్యోగిని విధినిర్వహణలో ఉండకుండా ఆమె కొడుకును ముఖ్య బుకింగ్ కౌంటర్లు కూర్చుండబెట్టి టికెట్లను ఇచ్చే బాధ్యతను అప్పజెప్పింది. రికార్డ్ అసిస్టెంట్ ఈ ఉద్యోగిని పై గతంలో సైతం కేశఖండనం కౌంటర్లో అవకతవకలు జరిగాయని విమర్శలు ఈ ఉద్యోగిని పై ఆరోపణలు ఉన్నాయి. అందులోనుండి బదిలీ చేసి గండాదీపం టికెట్లు బుకింగ్ కౌంటర్లో విధులకు కేటాయించారు. ఉద్యోగుల పనితీరును పర్యవేక్షించాల్సిన అధికారులు పర్యవేక్షణ నిల్.. ఆ బాలుడు టికెట్లు ఇచ్చే సమయంలో ఏదైనా పొరపాట్లు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు..? ఇలాంటి సంఘటన జరిగినప్పుడు దేవాలయంలోని అధికారులను ఎంక్వైరీ అధికారిగా నియమించి చేతులు దులుపుకుంటారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే దేవాలయ అధికారుల, ఉద్యోగుల అవినీతి , విధుల పట్ల అలసత్వం పై విజిలెన్స్ అధికారులు తనిఖీల్లో లోపాలను అక్రమాలు, ఆలయ ఖజానాకు నష్టం బాధ్యులైన అధికారుల ఉద్యోగులపై తగిన చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ అధికారులు దేవాదాయ ధర్మాదాయ శాఖ,కు ప్రభుత్వానికి నివేదికను అందించారు. ఈవో కూడా సరిగా సమయం కేటాయించడం లేదని ఆరోపణలు ఉన్నాయి, దేవాలయ ఉద్యోగులు విధుల పట్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు అనే విమర్శలు ఉన్నాయి. ఆలయ పర్యవేక్షణ వ్యవహారంలో ఆలయ ఈవో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు చాలానే ఉన్నాయి. ఇప్పటికైనా కొత్తగా వచ్చిన కమిషనర్ దేవాలయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

కేరళలో ట్రయాంగిల్ ఫైట్..

- కంచుకోటను నిలబెట్టుకునేందుకు కామ్రేడ్ల స్కెచ్

టీ మీడియా, ఏప్రిల్ 25,ఢిల్లీ:

ఎన్నికలు దేశవ్యాప్తంగా ఓ ఎత్తు అయితే..కేరళలో మాత్రం ఆసక్తికరంగా మారాయి. 20 ఎంపీ సీట్లున్న కేరళలో ఈసారి ఎలాగైనా పట్టు సాధించాలని భావిస్తోంది బీజేపీ. అందుకోసం అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకు అన్నింటిలో జాగ్రత్తలు తీసుకుంటూ వస్తోంది కమలదళం. కేరళలో మెజార్టీ సీట్లు గెలుచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్న కమలనాథులు.. అనుకున్నట్లు సీట్లు దక్కకపోయినా..ఓట్లు అయినా పెంచుకోవచ్చని భావిస్తున్నారు. ప్రధాని మోదీ, అమిత్‌షా, బీజేపీ నేషనల్ ప్రెసిడెంట్ జేపీనడ్డా వరుస ప్రచారం చేస్తున్నారు. రోడ్ షోలు, సభలు సమావేశాలతో జనాలను అట్రాక్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

వయనాడ్‌పై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి

కేరళలోని వయనాడ్ నుంచి రాహుల్ గాంధీ బరిలో ఉన్నారు. దాంతో వయనాడ్ సీటుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు కమలనాథులు. వయనాడ్ నుంచి రాహుల్‌గాంధీపై కేరళ బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ సురేంద్రన్‌ను బరిలోకి దింపారు. కాంగ్రెస్ పార్టీ కూడా వయనాడ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈసారి రాహుల్ గాంధీ ఒకే ఒక్క లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తుండటంతో.. గ్రౌండ్‌లో పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు ఏఐసీసీ నేతలు.ఇక కేరళలో కాంగ్రెస్ వర్సెస్ కమ్యూనిస్టుల మధ్య టగ్ ఆఫ్ వార్ నడుస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో వామపక్షాలతో కలసి పోటీ చేస్తున్న కాంగ్రెస్.. కేరళలో మాత్రం సింగిల్‌గానే బరిలో ఉంది. ఒంటరిగా పోటీ చేయడమే కాదు..కమ్యూనిస్టుల నుంచి తీవ్ర విమర్శలు, పోటీని ఎదుర్కొంటోంది కాంగ్రెస్.

కాంగ్రెస్, సీపీఐ మధ్య రాజకీయ వైరం

రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న వయనాడ్ సీటు నుంచి ఎల్‌డిఎఫ్ అభ్యర్థిగా డి రాజా సతీమణి అన్నీరాజా బరిలో ఉన్నారు. కేరళలోని 20 ఎంపీ సీట్లలో కమ్యూనిస్టులు.. కాంగ్రెస్ నుంచి తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నారు. దాంతో కేరళలో కాంగ్రెస్, సీపీఐల మధ్య రాజకీయ వైరం ముదిరింది. రెండుపక్షాల నేతలు ఒకరినొకరు టార్గెట్ చేసుకున్నారు. కేరళ సీఎం పినరయి విజయన్ కాంగ్రెస్ నేతలను టార్గెట్ చేస్తూ వస్తున్నారు. రాహుల్ గాంధీ సీరియస్ పొలిటీషియన్ కాదని విజయన్ అంటే.. కేరళ సీఎం బీజేపీతో చేతులు కలిపారని రాహుల్, ప్రియాంక ఆరోపించారు.

35 వేల మంది ప్రవాస ఓటర్లు

ఇలాంటి టఫ్ సిచ్యువేషన్‌లో కేరళలో ఎంపీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 26న కేరళలోని 20లోక్‌సభ స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరగనుంది. దాంతో ఓటింగ్‌పై దృష్టి పెట్టాయి పార్టీలు. వివిధ ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను రప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు నేతలు. ఈ క్రమంలో దుబాయ్‌లో ఉన్న ప్రవాస ఓటర్లను కేరళకు రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే 35 వేల మంది ప్రవాస ఓటర్లు కేరళకు వచ్చినట్లు లెక్కలు చెప్తున్నారు. పోలింగ్ రోజు ఉదయం వరకు మరో 10 వేల మంది రావొచ్చని అంచనా వేస్తున్నారు కేరళ అధికారులు.

ఎనిమిది మంది విద్యార్థులు ఆత్మహత్య..

టీ మీడియా, ఏప్రిల్ 25,హైదరాబాద్ :

2023-2024 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్ ఫలితాలను బుధవారం విద్యాశాఖ కార్యదర్శి విడుదల చేశారు. ఈ ఫలితాల్లో ఫస్టియర్ లో 60.01 శాతం, సెకండియర్ లో 64.19 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. దీంతో పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు మనస్థాపంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఉదయం 11 గంటలకు ఫలితాలు విడుదల కాగా నిన్న సాయంత్రం వరకు మొత్తం ఏడుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని చనిపోయారు. సంగారెడ్డి జిల్లా కొల్లూర్‌కు చెందిన సాయితేజ(17), అత్తాపూర్‌కు చెందిన హరిణి, అచ్చులాపూర్ గ్రామానికి చెందిన మైదం సాత్విక్, దొరగారి పల్లెకు చెందిన గట్టిక తేజస్విని, ముదిగొండకు చెందిన వాగదాని వైశాలి, చిలుకోడు గ్రామానికి చెందిన చిప్పా భార్గవి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. దీంతో ఆయా విద్యార్థుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తాగా రంగారెడ్డిలో ఓ బాలిక కూడా ఫెయిల్ అయ్యాననే మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో ఇప్పటి వరకు ఫలితాల కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల సంఖ్య 8 కి చేరగా.. ఇందులో అత్యధికంగా ఏడుగురు బాలికలే ఉన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

-,డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు

టీ మీడియా, ఏప్రిల్ 25, మహానంది:

ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని స్టాటిస్టికల్ సర్వైవ్ టీమ్ హెడ్, మహానంది డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు.గురువారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని ఆంజనేయపురం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి మార్గంలో వెళ్లే, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో, అక్రమంగా మద్యం, డబ్బు రవాణా జరగకుండా, ప్రతి వాహనా న్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, వాహనదారులందరూ ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లింగా ప్రసాద్, తలారి కాశయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈత సరదా, విషాదం కాకూడదు

-ఎస్పీ రక్షిత కే మూర్తి

టీ మీడియా, ఏప్రిల్ 25, వనపర్తి బ్యూరో :

తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల, చెరువులు,కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకోవాలి. వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదం కాకూడదు వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల వద్దకు చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కోదాడ ప్రమాద ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి

టీ మీడియా, ఏప్రిల్ 25,హైదరాబాద్:

సూర్యాపేట జిల్లా కోదాడ ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ ఘటనపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని పోలీసులకు సూచించారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ బైపాస్ రోడ్డుపై తెల్లవారుజాము ఐదున్నర గంటల ప్రాంతంలో ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కోదాడ మండలం చిమిర్యాలకు చెందిన జల్లా శ్రీకాంత్ చిన్నకుమార్తె లావణ్య చెవులు కుట్టించేందుకు%%% శ్రీకాంత్ దంపతులు, అత్తామామ.. వారి కుమార్తె, అల్లుడు, వారి పిల్లలు మొత్తం పదిమంది కారులో తెల్లవారుజామున విజయవాడలోని గుణదల చర్చ్‌కు హైదరాబాద్ నుంచి బయలుదేరారు. ఐదున్నర గంటల ప్రాంతంలో కోదాడ బైపాస్ వద్దకు రాగా.. ఇదే సమయంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీని వేగంగా వచ్చిన వీరి కారు బలంగా ఢీకొట్టింది.

తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన నామినేషన్ల పర్వం..

పెద్ద ఎత్తున పోటీ పడ్డ స్వతంత్ర అభ్యర్థులు..

టీ మీడియా, ఏప్రిల్ 25,హైదరాబాద్ :

ఏపీ, తెలంగాణలో నామినేషన్ల పర్వం ముగిసింది. చివరి రోజు కావడంతో అన్ని పార్టీలకు చెందిన అభ్యర్థులతో పాటు స్వతంత్రు కూడా పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. అనుచరులతో కలిసి ర్యాలీగా తరలివెళ్లి నామినేషన్లు వేశారు. ఇక రేపటినుంచి నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఈనెల 29 వరకు నామినేషన్లు విత్ డ్రా చేసుకునే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో 175 అసెంబ్లీ స్థానాలకు 3,300లకు పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. 25 పార్లమెంట్ స్థానాలకు 600మందికి పైగా అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇటు తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు 600ల మందికి పైగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలైన నామినేషన్లను పరిశీలించనున్నారు. ఈసీ రూల్స్‌కి అనుగణంగా అభ్యర్థులు నామినేషన్లను పూర్తి చేశారా లేదా అన్నది క్లియర్‌గా పరిశీలించనున్నారు. ఒకవేళ తేడా వస్తే ఆ నామినేషన్‌ను తిరస్కరిస్తారు. మరోవైపు ఈనెల 29 వరకు నామినేషన్లను విత్ డ్రా చేసుకునే అవకాశం ఉంది. వచ్చే నెల 13న ఏపీలో అసెంబ్లీ, ఎంపీ.. తెలంగాణలో ఎంపీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అలాగే కంటోన్మెంట్ ఉప ఎన్నిక పోలింగ్ కూడా అదే రోజు జరగనుంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

అమెరికా వ్యాప్తంగా విద్యార్థుల నిరసనలు

టీ మీడియా, ఏప్రిల్ 25,వాషింగ్టన్ :

గత కొన్ని వారాలుగా గాజాకు సంఘీభావంగా అమెరికా వ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. కొలంబియా, యేల్, న్యూయార్క్ యూనివర్శిటీలతో పాటు పలు కళాశాలల్లో శిబిరాలు ఏర్పడ్డాయి. విద్యాసంస్థల యాజమాన్యాలు నిరసనకారులను అదుపులోకి తీసుకునేందుకు భద్రతా దళాలను మోహరించాయి.గాజాలో శాశ్వత కాల్పుల విరమణ చేపట్టాలని, ఇజ్రాయిల్‌కు మద్దతుగా అమెరికా అందిస్తున్న మిలటరీ సాయాన్ని నిలిపివేయాలని, నిరసనల్లో పాల్గన్న విద్యార్థులు, అధ్యాపకులపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తున్నారు. యూదు, ముస్లింలకు చెందిన వ్యక్తులతో పాటు విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థులు, అధ్యాపకులు పాలస్తీనాకు మద్దతుగా చేపడుతున్న ఆందోళనల్లో పాల్గంటున్నారు. 'స్టూడెంట్స్ ఫర్ జస్టిస్ ఇన్ పాలస్తీనా', 'జెవిష్ వాయిస్ ఫర్ పీస్' వంటి సంస్థలు ఈ నిరసనలకు అధ్యక్షత వహిస్తున్నాయి. క్యాంపస్‌లలో ఏర్పాటు చేసిన శిబిరాలలో సర్వమత ప్రార్థనలు, సంగీత కార్యక్రమాలు, డ్రాయింగ్స్ వంటివి చేపడుతున్నారు. శాంతియుతంగా నిరసన చేపడుతున్న దాదాపు వందమందికి పైగా విద్యార్థులను, అధ్యాపకులను పోలీసులు గతవారం అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే.

లోక్ సభ ఎన్నికల నివేదికలను సకాలంలో సమర్పించాలి

రిటర్నింగ్ అధికారి రావిష్ గుప్తా

టీ మీడియా, ఏప్రిల్ 25, పెద్దపల్లిబ్యూరో :

లోక్ సభ ఎన్నికల నివేదికలను సకాలంలో సమర్పించాలని, ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణకు అధికారులు సమన్వయంతో పని చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా అన్నారు. గురువారం పెద్దపల్లి పార్లమెంట్ సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లోక్ సభ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా, పోలీస్ పరిశీలకులు మనీష్ చౌదరి, పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్,మంచిర్యాల జిల్లా కలెక్టర్ బి.సంతోష్, సహాయ అసెంబ్లీ సెగ్మెంట్ రిటర్నింగ్ అధికారులతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. పార్లమెంట్ సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా మాట్లాడుతూ,లోక్ సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ విభాగాలు చేసే కార్యక్రమాల నివేదికలను సకాలంలో సమర్పించాలని అన్నారు. ప్రతి రోజు వార్తా పత్రికలలో ఎన్నికలకు సంబంధించి వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ వార్త వివరాలు, సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులు, ఎన్నికల తనిఖీలలో చేస్తున్న జప్తు వివరాలు ఎప్పటికప్పుడు సమర్పించాలని పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో తుది ఓటర్ జాబితా రూపొందించి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని, ఓటర్ స్లిప్పుల పంపిణీ పురోగతికి సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు అందజేయాలని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్క ఓటరుకు ముందస్తుగా ఓటర్ స్లిప్ అందేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో జారీ చేసిన పోస్టల్ బ్యాలెట్ వివరాలు, వాటిలో ఎన్ని పోస్టల్ ఓట్లు నమోదయ్యాయి అనే అంశంపై ప్రతిరోజూ నివేదిక అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్ తరలించేందుకు అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని, ముందస్తుగా రూట్ పరిశీలించాలని, పట్టణ ప్రాంతాలలో ఇరుకు సందులలో పోలింగ్ కేంద్రాలు ఉన్నాయా అక్కడికి వాహనం వెళ్లేందుకు వీలు ఉంటుందా ముందుగానే పరిశీలించుకోవాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో ఎన్నికల ఏజెంట్లకు సెల్ ఫోన్ అనుమతి ఉండదని, పోలింగ్ కేంద్రం వద్ద ఏజెంట్లు ఓటర్లతో సంభాషించ డానికి వీలులేదని, దీనిపై పోలింగ్ సిబ్బందికి తగిన సమాచారం ఆదేశాలు జారీచేయాలని ఎన్నికల పరిశీలకులు సూచించారు. పోలింగ్ సమయంలో ఒకే చోట అధికంగా ప్రజలు గుమీగూడకుండా జాగ్రత్త వహించాలని, ఎన్నికల ప్రచార సమయంలో వివిధ రాజకీయ పార్టీల స్టార్ క్యాంపైనర్లు పర్యటించే సమయంలో వీడియో బృందాలతో పాటు అధికారులు తప్పనిసరిగా వెళ్లాలని, ప్రచారంలో ఏదైనా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే వెంటనే సమాచారం అందించాలని అన్నారు. ఓటరు జాబితా దగ్గరి నుంచి కౌంటింగ్ ముగిసే వరకు ప్రతి అంశంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ ఎటువంటి ఇబ్బందులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ఇప్పటివరకు కట్టుదిట్టంగా ఏర్పాటు చేశామని ఇదే స్ఫూర్తితో పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పెద్దపల్లి పార్లమెంట్ పోలీస్ పరిశీలకులు మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే దిశగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. నిష్పక్షపాతంగా పారదర్శకంగా విధులు నిర్వహించాలని,ఎన్నికల ర్యాలీలకు, సభలకు అనుమతులు ఇచ్చే సమయంలో నిబంధనలు పాటించాలని అన్నారు.పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా మాట్లాడుతూ, అభ్యర్థుల ప్రచార ఖర్చుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని స్టాటిక్ సర్వేలెన్సు, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలన్సు, వీడియో వ్యూయింగ్ , అకౌంటింగ్ బృందాలు వారికి కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను పాటించాలని, ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, నగదు, ఆభరణాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు అందించాలని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మొత్తం 15 లక్షల 92 వేలకు పైగా ఓటర్లు ఉన్నారని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ రేపటి నుంచి ప్రారంభిస్తామని, పట్టణ ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఒక్క ఓటర్కు ఓటర్ స్లిప్పు అందేలా ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ తెలిపారు. వేసవిలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పిస్తున్నామని, ఓటర్ క్యూలైన్ల వద్ద నీడ ఉండే విధంగా టెంట్లు, క్యూలైన్ల వద్ద చల్లని మంచినీరు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తున్నామని ఎన్నికల సమయంలో ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా ఏర్పాటు చేశామని, బ్యాంకార్లతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకులలో జరిగే అనుమానాస్పద లావాదేవీల వివరాలు సేకరిస్తున్నామని అన్నారు . పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన మేర ఈవీఎం యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, మొదటి దశ ర్యాండమైజేషన్ తర్వాత అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ఈవీఎం యంత్రాలను తరలించి స్ట్రాంగ్ రూం లలో భద్ర పర్చామని పార్లమెంట్ ఎన్నికలలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా అవసరమైన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రాలను సిద్ధం చేయనున్నట్లు అన్నారు. పోలింగ్ లో పెద్ద ఎత్తున ఓటర్లు పాల్గొని పోలింగ్ శాతం పెరిగే దిశగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతి విద్యా సంస్థలో ఓటరు లీడర్స్ క్లబ్ లను ఏర్పాటు చేశామని, ఓటరు అవగాహనపై కళాశాలలో వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో డిసిపి మంచిర్యాల, డిసిపి పెద్దపల్లి చేతన, పెద్దపల్లి అదనపు కలెక్టర్లు జే.అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్, జగిత్యాల, మంచిర్యాల అడిషనల్ కలెక్టర్ లు, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, హనుమా నాయక్, ఏసిపి లు, నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఐసీఐసీఐ కస్టమర్లకు భారీ షాక్..

టీ మీడియా, ఏప్రిల్ 25,హైదరాబాద్ :

ప్రయివేటు రంగానికి చెందిన రెండో అతిపెద్ద బ్యాంకు.. ఐసీఐసీఐ బ్యాంకుకు చెందిన మొబైల్ బ్యాంకింగ్ యాప్ ఐమొబైల్ పే లో సాంకేతిక లోపం/భద్రతా లోపం తలెత్తింది. ఈ మేరకు పలువురు ఐసీఐసీఐ కస్టమర్లు సోషల్ మీడియా ప్లాట్‌ఫాం %%% (ట్విట్టర్) వేదికగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఎదురవుతున్న ఇబ్బందుల గురించి పోస్టులు చేస్తున్నారు. ఐమొబైల్ పే యాప్‌లో ఇతరుల వివరాల్ని కూడా పొందగలుగుతున్నట్లు.. వీటిల్లో క్రెడిట్ కార్డులు వంటివి కూడా ఉన్నట్లు చెబుతున్నారు. ఆ వ్యక్తులెవరో కూడా తెలియట్లేదని.. దీని వల్ల తమ సమాచారం కూడా దుర్వినియోగం ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఐమొబైల్ పే యాప్‌లో క్రెడిట్ కార్డు వివరాల్లో క్రెడిట్ కార్డు పూర్తి నంబర్, ఎక్స్‌పైరీ డేట్ సహా సీవీవీ కూడా కనిపిస్తుంది. దీనిని ఇప్పుడు ఇతరులు కూడా యాక్సెస్ చేసుకునే విధంగా ఉందని సోషల్ మీడియా దృష్టికి తీసుకొస్తున్నారు. ఇంకా సెట్టింగ్స్‌ల్లో ఫారెన్ ట్రాన్సాక్షన్స్‌కు అడ్జస్ట్ చేసుకొని.. క్రెడిట్ కార్డుల్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని భయపడుతున్నారు యూజర్లు. మీరు కూడా ఇతరుల వివరాలు చూసినట్లయితే.. ఎలాంటి దుర్వినియోగం జరగకుండా ఉండేందుకు కంప్లైంట్ చేయాలని కోరుతున్నారు. ఐమొబైల్ పే యాప్‌లో చాలా మంది .. తాము ఇతరుల వివరాల్ని చూస్తున్నట్లు.. ఇది తీవ్రమైన భద్రతా లోపం అంటూ ఐసీఐసీఐ బ్యాంకుపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ముఖ్యంగా సెట్టింగ్స్ ద్వారా చిన్న మార్పు చేసి.. ఇంటర్నేషనల్ ట్రాన్సాక్షన్స్ చేసేందుకు ఇది దుర్వినియోగానికి దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని.. యూజర్ డేటా దుర్వినియోగం కాకుండా చూడాలని కోరుతున్నారు. ఇదే సమయంలో ఐసీఐసీఐ బ్యాంక్ సెక్యూరిటీ సిస్టమ్ ఎలా ఉందో సమీక్షించాలని కూడా ఈ సందర్భంగా కోరుతుండటం గమనార్హం. ప్రస్తుతం ఐమొబైల్ పే లో క్రెడిట్ కార్డులకు సంబంధించిన సెక్షన్ ఓపెన్ కావట్లేదు. ఇంకొందరు ఇదే సమస్య నేపథ్యంలో ఐసీఐసీఐ బ్యాంకుకు మెయిల్ చేసినా.. కస్టమర్ కేర్‌కు కాల్ చేసినా, మెయిల్ చేసినా స్పందించట్లేదని చెప్పారు. ఇలా ఆందోళన వ్యక్తం చేస్తూ ఒక యూజర్ చేసిన పోస్టుకు స్పందించిన మరో యూజర్.. తాను ఇప్పటివరకు 10 క్రెడిట్ కార్డుల డీటెయిల్స్ చూసినట్లు చెప్పడం గమనార్హం.

ఏపీలో ముగిసిన నామినేషన్ల గడువు

టీ మీడియా, ఏప్రిల్ 25,అమరావతి:

ఏపీలో సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మధ్యాహ్నం 3 గంటలతో పూర్తయింది.

25 లోక్‌సభ స్థానాలకు 731 మంది అభ్యర్థులు నామినే షన్ దాఖలు చేశారు. మొత్తం 175 అసెంబ్లీ సీట్లలో 4,210 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు.శుక్రవారం నామినేషన్ల పరిశీలన జరగనుంది. నామినేషన్ ఉపసంహ రణకు ఈ నెల 29 వరకు గడువు ఉంది. వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పులి వెందుల అసెంబ్లీ స్థానానికి ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు.

బస్సు షెల్టర్ ఏర్పాటు చేసిన ఆర్టీసీ అధికారులు

టీ మీడియా, ఏప్రిల్ 25,నిజాంపేట:

ఎన్నో సంవత్సరాల నుంచి నిజాంపేట మండల కేంద్రంలో బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఆర్టీసీ అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో మండల కేంద్రంలోని నూతన బస్ స్టాప్ వద్ద బస్సు షెల్టరు ఏర్పాటు చేయడం జరిగింది. నిజాంపేట మండల కేంద్రానికి చెందిన చిన్న పైడి శ్రీనివాస్ రెడ్డి తన సొంత 20 గుంటల భూమిని ఆర్టీసీ కి దానం చేసి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగింది. మెదక్ బస్ డిపో మేనేజర్ సుధా మాట్లాడుతూ ఈ ఎండాకాలంలో ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రయాణికులకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ప్రత్యామ్నాయంగా బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేయడం జరుగిందన్నారు. ఆర్టీసీకి సంబంధించిన ఖాళీ స్థలంలో భూమిలో హద్దు బందులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో ఆర్టీసీకి నిధులు కేటాయించినట్లయితే మండల కేంద్రంలో నూతన బస్టాండు కట్టించే ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ప్రయాణికులకు సేవలందించడమే ఆర్టీసీ ముఖ్య ఉద్దేశమన్నారు. గతంలో ఎంతోమంది డిపో మేనేజర్లు వచ్చిన ఎలాంటి చర్యలు చేపట్టలేదని ప్రస్తుత డిపో మేనేజర్ వచ్చిన తర్వాత నిజాంపేట బస్టాండ్ స్థలాన్ని గుర్తించి హద్దు బంధువులు ఏర్పాటు చేసినందుకు నిజాంపేట గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కంట్రోలర్ బాబు సింగ్, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కండక్టర్ పిల్లల ఉత్తమ ఫలితాలు

-స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో కమిటీఅభినందనలు

టీ మీడియా, ఏప్రిల్ 25, వనపర్తి బ్యూరో :

బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో వనపర్తి జిల్లాలోని వనపర్తి ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కండక్టర్ పిల్లలు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభలో దూసుకెళ్తున్నారు. ఆర్టీసీ కార్మికుల పిల్లలమైన మా ప్రతిభను ఎవరు ఆపలేరంటూ సత్తా చాటి నిరూపించారు. తాడిపర్తి గ్రామానికి చెందిన దళిత జాతి ముద్దుబిడ్డ బోధని గాయత్రి తండ్రి వనపర్తి డిపోలో పనిచేయుచున్న బీ.కే. విశ్వనాథ్ కండక్టర్ (280845) కూతురు ఇంటర్ మొదటి సంవత్సరంలో రావుస్ కాలేజీ వనపర్తిలో చదువుతూ ఎంపీసీ గ్రూపులో రాష్ట్రస్థాయిలో సెకండ్ ర్యాంకు వచ్చిన వారిలో చిన్నారి కూడా ఉన్నది. 467/470 మార్కులు సాధించిన సందర్భంగా చిన్నారి భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన చదువులలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూటిఎస్ ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వనపర్తి డిపో కమిటీ తరపున అధ్యక్షులు, కార్యదర్శి జెవి స్వామి, ఏ కృష్ణయ్యసి నాగేశ్వర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.సుహాస్ తండ్రి శ్రీధర్ (152676) 466/470 మార్కులు సాధించిన సందర్భంగా చిన్నారులు భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన చదువులలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ డిపో అధ్యక్షులు జె వి స్వామి, డిపో కార్యదర్శి ఏ కృష్ణయ్య, ప్రచార కార్యదర్శి సి నాగేశ్వర్ టిఎస్ ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వనపర్తి డిపో కమిటీ తరపున శుభాకాంక్షలు తెలిపారు

విద్యుత్ స్తంభాలు ఒరిగితే సమాచారం ఇవ్వండి

-ఏఈ ప్రభాకర్ రెడ్డి

టీ మీడియా, ఏప్రిల్ 25, మహానంది:

మండలంలోని గ్రామాల్లో, పంట పొలాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షానికి విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే వెంటనే సమాచారం ఇవ్వాలని మహానంది విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి గ్రామ లైన్మెన్ లకు గురువారం సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తమ పంట పొలాలకు వెళ్ళినప్పుడు, విద్యుత్ స్తంభాలు లేదా తీగలు తెగి పడిపోయి ఉంటే, వెంటనే స్థానిక లైన్మెన్ లేదా, తమకు తెలియజేయాలని తెలిపారు.ఇలా చేయడం వల్ల పంట పొలాల్లో తిరుగుతున్న వ్యక్తులు, పశువులు విద్యుత్ ఘాతానికి గూరి కాకుండా ఉండేందుకు,విద్యుత్ ప్రమాదాల గురికాకుండా ఉంటారన్నారు. విద్యుత్ స్తంభాలు, వైర్లు ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న సందర్భంలో, వాటి వివరాలను విద్యుత్ శాఖ సిబ్బందికి, అధికారులకు తెలియజేస్తే, వేంటనే ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇంటర్ లో మెరిసిన ఆలూరు విద్యార్థి

టీ మీడియా, ఏప్రిల్ 25,ఆర్మూర్:

ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఆలూర్ మండల కేంద్రానికి చెందిన గుర్రం చరణ్ గౌడ్ ప్రతిభ కనపరిచినాడు. తండ్రి సురేందర్ గౌడ్ గత మూడు సంవత్సరాల క్రితం చనిపోగా, తల్లి గీతా మధువాణి కష్టపడి చదివించింది..7 వ తరగతి వరకు మానస హైస్కూల్ లో చదువుకొని,8 వ తరగతి నుండి జక్రాన్ పల్లి మోడల్ స్కూల్ లో చదువును కొనసాగించారు. గత సంవత్సరం 10 వ తరగతి రిజల్ట్ లో మండల స్థాయిలో జీపీఏ 10/10 ర్యాంకు సాధించి, పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ లో 300 లోపు ర్యాంకు సాధించి, టి ఎస్ ఆర్ జె సి

13 రాష్ట్రాలకు నేడు రెండో దశ పోలింగ్

టీ మీడియా, ఏప్రిల్ 25,న్యూ ఢిల్లీ :

లోక్‌సభ ఎన్నికల్లో రేపు రెండో దశ పోలింగ్ జరగనుంది. ఈ విడతలో 13 రాష్ట్రాల్లోని మొత్తం 88 లోక్‌సభ స్థానాలకు ఓటింగ్‌ను నిర్వహించను న్నారు. వాస్తవానికి 89 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వ హించాల్సి ఉండగా 88 స్థానాల్లోనే పోలింగ్ జరుగుతోంది. ఎందుకంటే.. మధ్యప్రదేశ్‌లోని బేతుల్ స్థానం నుంచి బరిలోకి దిగిన బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థి అశోక్ భలవి ఏప్రిల్ 9న చని పోయారు.

దీంతో అక్కడ జరగాల్సిన ఎన్నికను కేంద్ర ఎన్నికల సంఘం మూడో దశకు (మే 7వ తేదీకి) వాయిదా వేసింది. రెండో విడతకు సంబంధించిన ఎన్నికల ప్రచారం బుధవారం సాయంత్రమే ముగిసింది. పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు ఖ్గార్తయ్యాయి. పొలింగ్ సమయం పెంపు .. ఎండలు, వడగాలుల ప్రభా వం ఎక్కువగా ఉన్నదున బీహార్‌లోని పలు స్థానాల పరిధిలో పోలింగ్ సమ యాన్ని పెంచుతున్నట్టు ఈసీ తెలిపింది. బంకా, ఖగారియా, ముంగేర్, మాధే పురా స్థానాల పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ నిర్వహించాలని తొలుత భావించారు. అయితే.. ఎండల కారణం గా ఓటర్ల సౌకర్యం కోసం ఆయా చోట్ల పోలింగ్ సమయాన్ని సాయంత్రం 6గంటల వరకు పొడిగిం చారు. ముంగేర్‌లోని 230 పోలింగ్ స్టేషన్లు, ఖగేరి యాలోని 299, మాధేపు రాలోని 207, బంకాలోని 363 పోలింగ్ స్టేషన్లలో సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది.

ఏ ఏ రాష్ట్రాల్లో అంటే

కేరళలోని 20 లోక్‌సభ స్థానాలు, కర్నాటక- 14, రాజస్థాన్- 13, మహారాష్ట్ర- 8, ఉత్తర్ప్రదేశ్- 8, మధ్య ప్రదేశ్- 6, అసోం, బిహార్ లలోని చెరో ఐదు స్థానాలు, ఛత్తీస్‌గఢ్, బంగాల్‌లలోని చెరో 3 స్థానాలు, మణిపుర్, త్రిపుర, జమ్ముకశ్మీర్‌లోని చెరో స్థానానికి పోలింగ్ జరగనుంది.

కాళ్ళ పారాణి ఆరకముందే నవ వధువు మృతి

టీ మీడియా, ఏప్రిల్ 25,కరీంనగర్:

కాళ్ళపారాణి ఆరకముందే నవ వధువు మృతి చెందిన ఘటన కరీంనగర్ లో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. జనగామ జిల్లా నర్మెట్ట మండలం వెల్దండ గ్రామానికి చెందిన స్వాతికి ఆదివారం వివాహం జరిగింది. సోమవారం వేములవాడకు వెళ్తున్న క్రమంలో కరీంనగర్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. తలకి బలమైన గాయం కావడంతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందింది. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఎన్.వి. జెసి కళాశాల విద్యార్థులు విజయదుంధుభి

టీ మీడియా, ఏప్రిల్ 25, కరీంనగర్:

నగరంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థుల గురువారం విడుదల అయిన జె.ఇ.ఇ మెయిన్స్ పలితాలలో ఎన్.వి. జె సి కళాశాల విద్యార్థులు బి.రాహుల్ 91.6,జి.సాత్విక్ 90.8,షేక్ షాహిద్ 79.4, ఇ. రమ 74.1, బి.అబిలాష్ 72.2 పర్సెంటైల్తో విజయకేతనం ఎగురవేశారు. ఇందులో బాగంగా.కళాశాల యాజమాన్యం "చైర్మన్ మహిపాల్ రెడ్డి, అతిధులుగా విచ్చేసిన ఆస్ట్రేలియన్ ప్రొఫెసర్ విక్టర్ లారెన్స్ గైఫ్ని మరియు హైకోర్టు లాయర్ కావేటి శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు వారి తల్లితండ్రులను శాలువా మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, వరప్రసాద్, రాంరెడ్డి,సింహాచలం హరిక్రిష్ణ, వ%శీ%గళ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొని గత పదిహేను సంవత్సరాలుగా మా ఎస్. వి. జెసి విద్యార్థులు ఇంటర్ జె. ఇ.ఇ. మెయిన్స్ లో మ%శీ%చి ర్యాంకులు సాధిస్తున్నారని వారి అభివృద్ధి మా ప్రధానలక్ష్యం అని విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

ఐఐటీ జేఈఈ ఫలితాలలో "అల్ఫోర్స్" కు ర్యాంకుల పంట

టీ మీడియా, ఏప్రిల్ 25,కరీంనగర్ :

ఐఐటీ -జేఈఈ (మెయిన్) 2024 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని అల్ఫోర్స్ విద్యా సంస్థలు అధినేత డా.వి.నరేందర్ రెడ్డి తెలిపారు. యమ్. హర్షిత్ 252 వ ర్యాంకుతో అత్యున్నత స్థానంలో విలువగా, ఏ. వర్షన్ రావు 444 వ ర్యాంకు, పి. మనోహర్ 466 వ ర్యాంకు. జి. శ్రీహాస్ 503 వ ర్యాంకు, బి. భరధ్వాజ్నాయక్ 781 వ ర్యాంకు, పి. చందన 1213 వ ర్యాంకు, సత్యాలమూల్యా 1301వ ర్యాంకు, సుభోదౌచౌదరి 1367 వ ర్యాంకు, కె.శ్రీనిధి 1562 వ ర్యాంకు, యమ్.డి.షఫిక్ 1603 వ ర్యాంకు, మిత్ర 1612 వ ర్యాంకు, సి. హెచ్. అనూహ్య 1632 ర్యాంకు, ఏ.శివవరుణ్ 1719 వ ర్యాంకు, యన్. ప్రణయ్ 1721 వ ర్యాంకు, పి.రాహుల్ 1751 వ ర్యాంకు, యమ్. ప్రరిణీత్రెడ్డి 1912 వ ర్యాంకు, జె. ఉ మామైత్ర 1953 వ ర్యాంకు, ఎల్, అరుణ్ కుమార్ 2353వ ర్యాంకు. సి. హెచ్, సిద్ధార్థ 2444 వ ర్యాంకు, పి.రాఘవీరారెడ్డి 2510 వ ర్యాంకు, కె.విశాల్ రెడ్డి 2557 వ ర్యాంకు, కె. రోహన్త్ 2643 వ ర్యాంకు, జె. హర్షవర్ధన్ 2908 వ ర్యాంకు, జి. లాహరి 2965 వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ కీర్తిని మరింత ఇనుమడింపజేశారు.1000 లోపు %-% 05 ర్యాంకులు, 5000 లోపు 34 ర్యాంకులు మరియు 461 మంది విద్యార్థులు ఐఐటీ (అడ్వాన్స్)పరీక్షకు అర్హత సాధించడం విశేషం. రాబోయే ఐఐటీ (అడ్వాన్స్) పరీక్ష వ్రాయుటకు ఎంపికైన విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందముచే కోచింగ్ ఇస్తున్నామన్నారు. 2023-24 విద్యా సంవత్సరములో 30 మంది విద్యార్థులు ప్రతిష్టాత్మక ఐఐటీ లలో సీట్లు సాధించగ మంది విద్యార్థులు వివిధ ఎన్ ఐటి లలో సీట్లు సాధించారు. పటిష్ట ప్రణాళికతో విద్యా భోధన , నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల , ఆహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందని తెలిపారు. రాబోయే ఐఐటీ (అడ్వాన్స్) పరీక్షలో కూడ మా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటీ లలో సీట్లు సాధిస్తారని విశ్వసిస్తున్నాట్లు తెలిపారు. ప్రతి సంవత్సరము ఐఐటీ ,ఎన్ఈఈటీ పోటి పరీక్షలలో అల్ఫోర్స్ విద్యార్థులు రాణిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఐఐటీ జేఈఈ (మెయిన్) 2024 ఫలితాలలో జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ చిన్నారులను వారి తల్లిదండ్రులను మన స్ఫూర్తిగా అభినందిస్తున్నాట్లు తెలిపారు .ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన మా అధ్యాపక , ఆధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

బ్రిడ్జిపై పగుళ్లు ప్రారంభం...ఆరంభం సూరత్వమేనా.?

టీ మీడియా, ఏప్రిల్ 25, మల్హర్ రావు:



మంథని నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన బ్రిడ్జిల నిర్మాణాలు ఆరంభం సూరత్వమేనా.? అన్నట్లుగా మారుతున్నాయి. ఇందుకు సాక్షాత్తు నిదర్శనమే రూ.లక్ష కోట్లతో నిర్మాణం చేసిన కాళేశ్వరం మెడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు భారీగా పగుళ్లు తెలి మొన్న దేశవ్యాప్తంగా సంచలనాత్మకంగా మారింది.ఆ సంఘటన మరువకముందే ఇటీవల అర్ధరాత్రి భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళపల్లి, పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓదేడ్ మానేరుపై కోట్ల రూపాయలతో నిర్మాణ పనుల్లో కొనసాగుతున్న వంతెన అర్ధరాత్రి గాలిదుమారంతో కుప్పకూలి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ రెండు సంఘటనలపై ప్రజలు చర్చలు చేస్తున్న నేపథ్యంలో ఇటీవల రూ.50 కోట్లతో నిర్మాణం చేపట్టి రాకపోకలు కొనసాగుతున్న మండల కేంద్రమైన తాడిచెర్ల, ఖమ్మంపల్లి బ్రిడ్జిపై పగుళ్లు తెలి ఇనుప రాడ్లు సైతం బయటపడ్డాయి.గత ప్రభుత్వం బ్రిడ్జిలు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతోనే వరుస సంఘటనలు సంభవిస్తున్నాయని పలువురు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా ఆర్అండ్ బి అధికారులు బ్రిడ్జిలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన దుద్దిల్ల శ్రీను బాబు

టీ మీడియా, ఏప్రిల్ 25,మల్హర్ రావు:

రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు గురువారం మంథని పట్టణానికి చెందిన మంతెన రాకేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, అలాగే విలోచవరం గ్రామానికి చెందిన ఆక్కపాక లక్ష్మి ఇటీవల వడదెబ్బతో ఉపాధి హామీ కూలి మృతి చెందగా బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అధైర్య పడొద్దు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

చదువులో మెరిసిన కోట సిరి

టీ మీడియా, ఏప్రిల్ 25,ఆర్మూర్ :

ఇంటర్ ఫలితాలలో జిల్లా విద్యార్థులు సత్తా చాటారు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగారు .తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహంతో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారు. రెండవ సంవత్సరం 60 శాతం ఉత్తీర్ణత సాధించగా ఇందులో బాలికలదే పై చేయి. పట్టణంలోని గీత మెడికల్ యజమాని కోట నరేష్, గీత దంపతుల కుమార్తె కోట సిరి ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 968 మార్కులు సాధించింది. ప్రాథమిక విద్యాభ్యాసం పట్టణంలోని విజయ్ హై స్కూల్ లో చదివిన విద్యార్థిని చిన్ననాటి నుండి కూచిపూడి,, భరతనాట్యం తదితర నృత్య ప్రదర్శనలతో జిల్లా,, రాష్ట్ర స్థాయిలోనే ప్రతిభ కనబరిచింది. ఉత్తమ మార్కులు రావడం ఆనందంగా ఉందని ,,అమ్మ నాన్నలు ఎంతో కష్టపడి చదివించినట్టు,, భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా సేవ చేయాలని ఉందని ఈ సందర్భంగా తెలిపింది.

కర్నూల్లో సత్తా చాటేంది ఎవరు

-మాదిగలఓట్లే కీలకం

టీ మీడియా, ఏప్రిల్ 25, వనపర్తి బ్యూరో :



ప్రతి ఎన్నికలోనూ నాగర్ కర్నూల్ ఓటర్లు విలక్షణ తీర్పునిస్తారనే పేరుంది. ఈ ఎస్సీ రిజర్వ్ లోక్సభ స్థానంలో గద్వాల, అలంపూర్, నాగర్ కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి, వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో అలంపూర్, అచ్చంపేట ఎస్సీ రిజర్వ్ కాగా మిగిలిన నియోజకవర్గాలు జనరల్. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ 7 స్థానాల్లో గద్వాల, అలంపూర్ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. 2011 జనాభా లెక్కల ప్రకారం నాగర్కర్నూల్ స్థానంలో 17.32 లక్షల ఓటర్లున్నారు. వీరిలో సుమారు 20% ఎస్సీ ఓటర్లుండగా, ఎస్టీ ఓటర్ల సంఖ్య దాదాపు 1.6 లక్షలు. ఇక్కడ 3.75 లక్షల వరకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓట్లున్నాయి. మొత్తం ఓటర్లలో 88 శాతం మంది గ్రామీణ ప్రాంతాల వారే.ఈసారి నాగర్ కర్నూల్ స్థానంలో త్రిముఖ పోరు జరుగుతుండగా, ఈ పోరులో కాంగ్రెస్, బీజేపీలు ముందున్నాయి. కాంగ్రెస్ నుంచి పార్టీ సీనియర్ నేత డా. మల్లు రవి, బీజేపీ నుంచి మాజీమంత్రి, సిట్టింగ్ ఎంపీ పోతుగంటి రాములు కుమారుడు భరత్ ప్రసాద్, బరిలో ఉన్నారు. బీఆర్ఎస్, బీఎస్పీ మధ్య కుదిరిన ఎన్నికల పొత్తులో భాగంగా ఈసారి ఈ సీటు బీఎస్పీకి దక్కగా, ఇక్కడి నుంచి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తున్నారు. 1998లో ఇక్కడ కాంగ్రెస్ తరపున డా. మల్లు రవి గెలిచారు. 1999, 2004లో టీడీపీ తరపున మందా జగన్నాథం, 2009లో ఆయనే కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచారు. 2014 ఎన్నికల్లో ఈ సీటు నుంచి పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి నంది ఎల్లయ్య ఎంపీ అయ్యారు. 2019లో బీఆర్ఎస్ అభ్యర్థి పోతుగంటి రాములు విక్టరీ కొట్టారు.అనాదిగా ఈ నియోజక వర్గం కాంగ్రెస్కు కంచుకోటగా ఉంది. దీంతో ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా దీనిని కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ ఆరాటపడుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సీటు పరిధిలో లక్షకు పైగా మెజారిటీ సాధించటం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం, 6 పథకాల ప్రభావం,కొత్తగా వస్తున్న ఉద్యోగాల నోటిఫికేషన్ల వల్ల తమ గెలుపు నల్లేరుపై నడకే అని ఆపార్టీ లీడర్లు అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం వంగూరు మండలం కొండారెడ్డి పల్లి కావడం, కాంగ్రెస్ పార్టీకి ఇక్కడ గ్రామస్థాయిలో మంచి పట్టు ఉండటం తమకు మంచి మెజారిటీని తెచ్చి పెట్టనున్నాయని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. మరోవైపు ఈ సీటును ఎలాగైనా కైవసం చేసుకోవాలని బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. గత లోక్సభ ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన బంగారు లక్ష్మణ్ కుమార్తె శృతి సుమారు 1.30 లక్షల ఓట్లు సాధించారు. కానీ, అమెను పక్కనబెట్టిన పార్టీ అధిష్టానం బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ రాములు కుమారుడైన భరత్ ప్రసాద్ను బరిలో దించింది. ఒక్కసారి అవకాశం ఇవ్వండంటూ పార్టీ ఓటర్ల మద్దతు పొందేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ప్రధాని మోదీ నాగర్ కర్నూలులో ఏర్పాటైన బహిరంగ సభలో పాల్గొని కొంత జోష్ తెచ్చే యత్నం చేశారు. వివాదరహితుడిగా, సౌమ్యుడిగా పేరున్న సీనియర్ నేత రాములుకున్న పరిచయాలు, అయోధ్య అంశం, మోదీ చరిష్మా తనకు కలసి వస్తాయని బీజేపీ అంచనా వేసుకుంటోంది. తాము అధికారంలోకి వస్తే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు అండగా నిలుస్తామని, శ్రీశైలానికి నల్లమల అభయారణ్యం నుంచి ఎలివేటెడ్ కారిడార్, గద్వాల రాయచూర్ వయా మాచర్ల రైల్వే లైన్ నిర్మాణం, హార్టికల్చర్ వర్సిటీ వంటివి అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇస్తోంది. పార్టీ బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తులో భాగంగా ఈ సీటులో ఈసారి బీఎస్పీ అభ్యర్థి ఆర్, ఎస్. ప్రవీణ్ కుమార్ బరిలో నిలిచారు. అలంపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రవీణ్ కుమార్, కేంద్ర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలను ప్రచారాస్త్రాలుగా మార్చుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల వేళ కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసిన ఈ నేతను ఓటర్లు ఏమేరకు రిసీవ్చేసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన జ్యోతి బా పూలె కళాశాల

టీ మీడియా, ఏప్రిల్ 25 ,సంగారెడ్డి:

జిల్లా ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన జ్యోతి బా పూలె కళాశాల విద్యార్థిని. బుధవారం 24 ఎప్రిల్ నాడు ప్రకటంచిన తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో 1000. మార్కులకు గాను 975 మార్కులు సాధించిన సంగారెడ్డి పట్టణానికు చెందిన జ్యోతి బా పూలె కళాశాల విద్యార్థిని ఆశ్రీత నందన . అందోల్ మండలం చందాం పేట గ్రామానికి చెందిన మేకల రామస్వామి వినోద దంపతులు సంగారెడ్డి పట్టణం డ్రైవర్స్ కాలని లో అద్దెకు ఉంటున్నారు విద్యార్థిని తండ్రి కారు టెక్నీషియన్ కాగా తల్లి నర్సు .తమ కూతురు చిన్నపటి నుండీ చదువులో ప్రతిభ చూపుతూ ఇంటర్ ఫలితాల్లో ఎక్కువ మార్కులు తెచ్చుకొని టాపర్ గా నిలవడం ఆనందంగా ఉందని విద్యార్థిని తల్లితండ్రులు అన్నారు.

తెలంగాణ భాషా సంస్కృతిక మండలి ఆధ్వర్యంలో సన్మానం

టీ మీడియా, ఏప్రిల్ 25, వనపర్తి బ్యూరో :

ఆంధ్ర విద్యాలయ విద్యాసంస్థల వ్యవస్థాపక కార్యదర్శి బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి పరివార్ధత ముద్రణ గ్రంధావిష్కరణ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి హాజరైనారు. అక్కడ కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ని సన్మానం చేయడం జరిగింది.

బీఆర్ఎస్‌కు బీగ్ షాక్

- కాంగ్రెస్‌లో చేరిన వరంగల్ మేయర్

టీ మీడియా, ఏప్రిల్ 25,హైదరాబాద్:

లోక్ సభ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. గురువారం వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమక్షంలో ఆమె కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. జగ్గారెడ్డి ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు ఆమె దూరంగా ఉంటున్నారు. కేటీఆర్ వరంగల్ పర్యటనలో ఆమె కనిపించలేదు. దీంతో ఆమె పార్టీని వీడుతారనే ప్రచారం సాగింది. గుండు సుధారాణి 2002 నుంచి 2004 వరకు టీటీడీ బోర్డు సభ్యురాలిగా ఉన్నారు. 2010లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2016లో ఆమె టీడీపీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

మా కెప్టెన్ మోదీ కాంగ్రెస్ కెప్టెన్ ఎవరు సూటిగా ప్రశ్నించిన భారతీయ జనతా పార్టీ

టీ మీడియా, ఏప్రిల్ 25,హైదరాబాద్:

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన బండి సంజయ్. బండి సంజయ్ నామినేషన్ తర్వాత కరీంనగర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై విరుచుకుపడ్డారు బీజేపీ నేతలు. ఈ రెండు పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కులేదని విమర్శించారు. లోక్ సభ ఎన్నికల్లో ఇప్పటికే గుజరాత్‌లో బీజేపీ ఖాతా తెరిచిందని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రబాయి పటేల్ తెలిపారు. సూరత్ లోక్‌సభ స్థానాన్ని బీజేపీ ఏకగ్రీవంగా గెలుచుకుందన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో 400 సీట్లలో విజయం సాధిస్తామన్న ఆయన, ఇంకా 399 సీట్లలో మనం గెలిపించాలని పిలుపునిచ్చారు. మోదీజీ మూడోసారి ప్రధానమంత్రి కానున్నారని స్పష్టం చేశారు. మోదీని ఆశీర్వదించండి.. తెలంగాణ సంక్షేమాన్ని మోదీ చూసుకుంటారన్నారు అని భూపేంద్రబాయి అన్నారు. నరేంద్ర మోదీ పాలనలో ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గౌరవాన్ని పెంచారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపి, భారత విద్యార్థులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చిన ఘనత నరేంద్ర మోదీకే దక్కిందని గుజరాత్ సీఎం అన్నారు. మా కెప్టెన్ మోదీ..కాంగ్రెస్ కెప్టెన్ ఎవరని ప్రశ్నించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్. తానూ లోకల్, బీఆర్ఎస్ అభ్యర్థి నాన్‌లోకల్, కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా గుర్తుపట్టలేని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. తనను ఓడగొట్టడానికి ఆ రెండు పార్టీలు ఏకమయ్యాయని మండిపడ్డారు. 12వేల కోట్ల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన తనకే ప్రజల మద్దతు ఉందన్నారు బండి సంజయ్. దేశం మొత్తం ప్రధాని నరేంద్ర మోదీ వైపు చూస్తోందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి. మరోసారి బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్ కోసం అన్ని వర్గాల ప్రజలు మే 13న ఓటు వేయాలని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందిని కిషన్ రెడ్డి అన్నారు.

తారక రామ నిర్వాసితులపై నిర్లక్ష్యం

-పరిహారం, పునరావాసానికి రూ.193.21కోట్లు అవసరం
-అదిగో.. ఇదిగో అంటూనే ఐదేళ్లుకాలక్షేపం
-అంతకు ముందు బాబు వైఖరీ అంతే

టీ మీడియా, ఏప్రిల్ 25,విజయనగరం :

జిల్లాలోని తారకరామ తీర్థసాగర్ నిర్వాసితులపై నాడు చంద్రబాబు, నేడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించాయి. ఐదేళ్లుగా అదిగో ఇదిగో అంటూ కాలక్షేపం చేసుకొచ్చిన వైసిపి ప్రభుత్వం ప్రాజెక్టులన్నీ తమ హయాంలోనే అభివృద్ధి చెందాయంటూ కితాబిచ్చేస్తోంది. ఇవన్నీ వట్టిమాటలు కావడంతో నిర్వాసితులు%ొ% అధికార పార్టీ నాయకులపై అగ్గిమీద గుగ్గిలమౌతున్నారు. రెండు నెలల క్రితం తారకరామతీర్థసాగర్ ప్రాజెక్టు నిర్వాసితులు స్థానిక ఎమ్మెల్యే, ఎమ్‌పిలను చుట్టుముట్టి ప్రశ్నించడమే ఇందుకు తార్కాణంగా చెప్పుకోవచ్చు. ఇటీవల ఎన్నికల ప్రచారంలో జిల్లాకు వచ్చిన చంద్రబాబు కూడా తారకరామ ప్రాజెక్టు నిర్మాణ పనులు, నిర్వాసిత సమస్యలపై మొసలి కన్నీరు కార్చారు. ఎన్నికల వేళ ప్రాజెక్టు పూర్తిచేయకపోవడం, నిర్వాసితులకు నిధులు కేటాయించకపోవడంపై రాజకీయ చర్చనడుస్తోంది. జిల్లాలో నాలుగు మండలాల పరిధిలో 24 వేల ఎకరాలకు సాగునీరు, విజయనగరం వాసులకు తాగునీటి అవసరాలు తీర్చేందుకు 2004లో రామతీర్థసాగర్ నిర్మాణం చేపట్టిన విషయం విదితమే. ఇందులో భాగంగా అప్పట్లోనే నెల్లిమర్ల మండలం కోరాడపేట, పడాలపేట, ఆత్మారామునిఅగ్రహారం గ్రామాలను పూర్తిగా ముంపు ప్రాంతాలుగా గుర్తించారు. సారిపల్లి వాసులు పూర్తిగా భూములు కోల్పోతారని ఆ రిపోర్టులో పేర్కొన్నారు. భూములన్నీ పోయాక ఊళ్లో ఉండి తామేం చేస్తామన్నది సారిపల్లి వాసుల వాదన. ఈ నేపథ్యంలో తమను ప్రత్యేకంగా ఆదుకోవాలంటూ ఆ గ్రామస్తులు కోరారు. ఇందుకు నాటి టిడిపి, అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వాలతోపాటు వైసిపి కూడా అంగీకరించినప్పటికీ ఆచరణలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. అటు పూర్తి ముంపు గ్రామాల గురించి కూడా పట్టించుకోలేదు. ప్రభుత్వం గుర్తించిన మూడు ముంపు గ్రామాల నిర్మాణ విలువ (స్ట్రక్చరల్ వేల్యూ) రూ.34.46 కోట్లుగా అప్పట్లో లెక్కించారు. ప్రస్తుతం దీని విలువ సుమారు నాలుగు రెట్లు పెరిగి ఉంటుంది. కోరాడపేటలోని 171 కుటుంబాలవారికి పునరావాస కాలనీ నిర్మించేందుకు చాలా ఏళ్ల క్రితమే 19.6 ఎకరాల భూమిని గుర్తించారు. ఇంటి నిర్మాణానికి రూ.2.84 లక్షల చొప్పున మంజూరు చేస్తామంటూ అప్పట్లో ఇచ్చిన హామీ గాలికి వదిలేశారు. ఇక పడాలపేట, ఎటి అగ్రహారం గ్రామాల నిర్వాసితులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద కుటుంబానికి రూ.6.75లక్షల చొప్పున చెల్లించేందుకు 2012 నాటి ప్రభుత్వం ప్రతిపాదించగా నిర్వాసితులు ఇందుకు సమ్మతించారు. ఈ లెక్కన రెండు గ్రామాల్లోని 648 కుటుంబాలకు మొత్తం రూ.43.74 కోట్ల మేర విడుదల చేయాలి. అది కూడా అమలుకు నోచుకోలేదు. సారిపల్లి గ్రామంలోని ప్రజలంతా ఇళ్లు తప్ప సర్వం కోల్పోతున్నందుకు ప్రత్యేక ఆర్థిక సాయం చేస్తామంటూ గతంలో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ లెక్కన మొత్తం 1450 కుటుంబాలకు రూ.75.69 కోట్లు అవసర మౌతుందని అధికారులు అ